

మోత్కూరులో లబ్ధిదారులకు రూ.లక్ష సాయం చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

# బలహీన వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- బీసీలకు చేయూత నిరంతర ప్రక్రియ
- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్
- 200 మందికి లక్ష రూపాయల సాయం చెక్కుల పంపిణీ

తిరుమలగిరి, అక్టోబర్ 5 : రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల అభివృద్ధే బీఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. గురువారం తిరుమలగిరి మండల కేంద్రంలో నియోజక వర్గ వ్యాప్తంగా 200 మంది బీసీ లబ్ధిదారులకు బీసీ బంధు చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. సమాజంలోని సబ్బండ వర్గాల అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. కుల వృత్తులపై ఆధారపడిన వారికి చేయూత ఇచ్చేందుకే సీఎం కేసీఆర్ రూ.లక్ష సాయం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు చెప్పారు. బీసీలకు చేయూత నిరంతర ప్రక్రియ అన్నారు. పేదలకు మరింతగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలంటే సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని, అందుకే మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం, జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికా, రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్, కె.కిశోర్, రైతు బంధు జిల్లా కో ఆర్డినేటర్ రజాక్, మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, రైతు బంధు సమితి సభ్యులు, మార్కెట్ డైరెక్టర్లు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు, గ్రంథాలయ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు తిరుమలగిరిలోని తన నివాసంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ రూ.లక్ష సాయం చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్, జిల్లా బీసీ సంక్షేమాధికారి పి.యాదయ్య, ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఫణిగిరి బౌద్ధ మ్యూజియం ప్రారంభం..

నాగారం : మండలంలోని ఫణిగిరి గ్రామంలో తాత్కాలిక భవనంలో ఏర్పాటు చేసిన బౌద్ధ మ్యూజియంను ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చారిత్రక బౌద్ధ సంపదను సంరక్షించి భావి తరాలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం మామిడిపల్లి గ్రామంలో ముదిరాజ్‌ల కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రియాంక, పురావస్తు శాఖ ఏడీ బుజ్జి, పంచాయతీ రాజ్ డీఈ కొండయ్య, ఇరిగేషన్ డీఈ పిచ్చయ్య, తాసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ శోభారాణి, పంచాయతీ రాజ్ ఏఈ రవికుమార్, సర్పంచ్ గట్టు నరసింహారావు, ఎంపీటీసీ జంపాల శోభ, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ పాలనలో క్రీడలకు ప్రాధాన్యం

- ఎంపీపీ రేణుక

అర్వపల్లి, అక్టోబర్ 5 : ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో క్రీడలకు సముచిత స్థానం దక్కిందని ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్య యాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీలకు క్రీడా సామగ్రి పంపిణీ చేసి మాట్లాడారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు రూ.లక్ష సాయం చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీఓ సందీప్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ రాజు, బీఆర్‌ఎస్ మండల నాయకుడు బొడ్డు రామలింగయ్య, ఎంపీటీసీ రాచకొండ గీతాసురేశ్, గంట సుమలత, సర్పంచులు పెరుమాళ్ల పద్మావెంకటయ్య, దానం యాదగిరి, ఉయ్యాల రాము, వేముల గణేశ్, దుబ్బాక ఎల్లంరాజు పాల్గొన్నారు.



క్రీడాకారులకు క్రీడా సామగ్రి అందజేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీలు

# ఫిజియోథెరపీకి పేర్లు నమోదు చేసుకోవాలి

- ఎంఈఓ రాములునాయక్

నూతనకల్, అక్టోబర్ 5 : ఫిజియోథెరపీ కోసం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు పాఠశాలలో పేర్లు నమోదు చేసుకోవాలని ఎంఈఓ రాములునాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ప్రత్యేక అవసరాల విద్యార్థులకు గురువారం ఫిజియోథెరపీపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి గురువారం ఎమ్మార్సీ భవనంలో ఫిజియోథెరపీ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫిజియోథెరపీ వైద్యుడు కృష్ణ, ఉపాధ్యాయుడు రేపాక లింగయ్య పాల్గొన్నారు.



విద్యార్థికి ఫిజియోథెరపీ చేస్తున్న డాక్టర్ కృష్ణ

# పల్లె ప్రగతితో సరికొత్తగా దుబ్బ తండా

- రూ.5 కోట్లతో గ్రామంలో అభివృద్ధి పనులు
- అడుగడుగునా సీసీ రోడ్లు
- ఇంటింటికీ మిషన్ భగీరథ నీళ్లు
- తండావాసుల హర్షం




నూతన గ్రామ పంచాయతీ

ఆత్మకూర్(ఎస్), అక్టోబర్ 5 : ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధికి ఆమడ దూరంలో దుబ్బతండా ఉన్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి అభివృద్ధే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పని చేస్తున్నది. ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమంతో దుబ్బతండా రూపురేఖలు మారిపోయాయి. అభివృద్ధి, పచ్చదనం, శుభ్రతలో ప్రగతి పథంలో పయనిస్తున్నది. గ్రామంలో ఇప్పటికే కోట్ల రూపాయాలతో పలు రకాల అభివృద్ధి పనులు చేపట్టారు. పల్లె ప్రకృతి వనం, కంపోస్ట్ యార్డ్, వైకుంఠ ధామం, నర్సరీ, ఓవర్ హెడ్ ట్యాంక్‌లు, సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, చెత్త సేకరణకు ట్రాక్టరు కొనుగోలు చేసి చెత్త రహిత గ్రామంగా తీర్చిదిదుతున్నారు. ట్యాంకర్ ద్వారా మొక్కలకు నీళ్లు పోసి పచ్చదనం పెంపొందిస్తున్నారు.



సీసీ రోడ్డు

### గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు..

- రూ.10 లక్షలతో ఎన్‌ఆర్‌ఈజీఎస్ రోడ్ల నిర్మాణం
- రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం
- రూ.10 లక్షలతో ఎస్‌డీఎఫ్ సీసీ రోడ్లు
- రూ.10.80 లక్షలతో వైకుంఠ ధామం
- రూ.25 వేలతో డంపింగ్ యార్డ్
- రూ.8.9 లక్షలతో విద్యుత్ నిర్మాణాలు, పనులు
- రూ.7.4 లక్షల డీఎంఎఫ్‌టీ నిధులులతో వాటర్ ట్యాంక్, వీధి దీపాలు
- రూ.17 లక్షలతో తెలంగాణకు హరితహారం

### సంక్షేమ పథకాల అమలు..

- ఆసరా ఫించన్లు 29 మందికి రూ.40.47 లక్షలు
- ముగ్గురికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్
- 26 మందికి రూ.3.61 లక్షలతో కేసీఆర్ కిట్లు
- రైతు బంధు పథకం ద్వారా 659 మందికి రూ.94 లక్షలు పంపిణీ
- 61మందికి రూ.29.87 లక్షలతో రైతు రుణ మాఫీ
- రూ.57 లక్షలతో 12 స్వయం సహాయక సంఘాలకు రుణాలు
- 90 మందికి రూ.10 లక్షలతో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం

### మంత్రి సహకారంతో అభివృద్ధి



పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా దుబ్బతండా రూపురేఖలు పూర్తిగా మారాయి. మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో తండాలో అన్ని పనులు విడుతల వారీగా కొనసాగిస్తూ ముందుకు సాగుతున్నాం. కేసీఆర్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తండాల దశ మారింది. తండాలో అన్ని సమస్యలను ఎప్పటికప్పుడూ పరిష్కరించి ముందుకు సాగుతున్నాం.

– జాటోతు రవీందర్‌నాయక్, సర్పంచ్, దుబ్బతండా

### తండాలో అడుగడుగునా సీసీ రోడ్లు



గ్రామంలో అన్ని వార్డులో సీసీ రోడ్లు వేసి అద్దంలా మార్చారు. గతంలో ఏ బజారు చూసినా బురదమయంగా ఉండేది. వాన కాలం వచ్చిందంటే అడుగు తీసి అడుగు వేసే పరిస్థితి ఉండేది కాదు. మా గ్రామాన్ని అన్ని రంగాలో అభివృద్ధి చేసిన మంత్రి జగదీశ్‌రెడ్డికి రుణపడి ఉంటాం.

– జాటోతు టీక్యా, దుబ్బతండా

# బతుకమ్మ చీరెలు పంపిణీ

తిరుమలగిరి, అక్టోబర్ 5 : తిరుమలగిరి మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో మహిళలకు బతుకమ్మ చీరెలను మున్సిపల్ చైర్‌పర్సన్ రజినీ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు ప్రతీక అయిన బతుకమ్మ పండగకు ప్రతీ ఏడాది ఆడ బిడ్డలకు ప్రభుత్వం చీరెలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మోత్కూరు : రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుకగా మహిళలకు అందిస్తున్న బతుకమ్మ చీరెలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మోత్కూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రీమేఘారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని జామచెట్లబావిలో మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రజలు వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దబ్బెటి విజయారమేశ్, కమిషనర్ శ్రీకాంత్, బీఆర్‌ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



తిరుమలగిరి మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజినీ

### ఆత్మగౌరవ ప్రతీక బతుకమ్మ సారె..

అడ్డగూడూరు : రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బతుకమ్మ సారె ఆడబిడ్డల ఆత్మగౌరవ ప్రతీక అని ఎంపీపీ దర్శనాల అంజయ్య, జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతీఅయోధ్య అన్నారు. మండల కేంద్రంతో పాటు చౌళ్లరామారం, గోవిందాపురం, కోటమర్తి, చిర్రగూడూరు గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం అందించిన బతుకమ్మ చీరెలు, స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు. మండల ప్రత్యేకాధికారి కృష్ణ, ఎంపీడీఓ చంద్రమౌళి, ఆయా గ్రామాల సర్పంచులు బాలెంల త్రివేణి, కమ్మంపాటి పరమేశ్, జోజి, వెరోనికమ్మ, మండల కో ఆప్షన్ సభ్యుడు ఆంథోని, ఎంపీఓ ప్రేమలత, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



మోత్కూరు : జామచెట్లబావిలో బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రీమేఘారెడ్డి



అడ్డగూడూరు : చౌళ్లరామారంలో బతుకమ్మ చీరెలను పంపీణీ చేస్తున్న ఎంపీపీ అంజయ్య, జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతీఅయోధ్య